క్లుప్తంగా

విద్యార్థులు అన్ని రంగాల్లో రాణించాలి



హిమాయత్‌నగర్ ప్రాథమిక పాఠశాలలో ఉపాధ్యాయులతో విద్యార్థులు

మొయినాబాద్‌రూరల్: విద్యార్థులు అన్ని రంగాల్లో రాణించాలని హిమాయత్‌నగర్ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాములు తెలిపారు. శనివారం మండల పరిధిలోని హిమాయత్‌నగర్ పాఠశాలలో స్వయం పరిపాలన దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఉపాధ్యాయులుగా మారి తోటి విద్యార్థులకు పాఠాలు బోధించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు స్వప్న, సునీత, సంతోషి, మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

మళ్లీ మోదీయే ప్రధాని

బీజేపీ రాష్ట్ర కార్యదర్శి బెక్కిరి జనార్దన్‌రెడ్డి

మొయినాబాద్‌రూరల్: వచ్చే లోక్‌సభ ఎన్నికల్లో బీజేపీ విజయఢంకా మోగించి మూడోసారి మళ్లీ నరేంద్రమోదీ ప్రధాని కావడం ఖాయమని బీజేపీ రాష్ట్ర కార్యదర్శి బెక్కిరి జనార్దన్‌రెడ్డి జోస్యం చెప్పారు. వైకుంఠ ఏకాదశి సందర్భంగా కనకమామిడి వేంకటేశ్వర స్వామిని దర్శించుకున్న ఆయన బీజేపీ నాయకులతో కలిసి విలేకరులతో మాట్లాడారు. రానున్న ఎన్నికల్లో పార్టీ గెలుపునకు కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు నక్కలపల్లి జంగారెడ్డి, పద్మనాభం, ప్రభాకర్‌రెడ్డి, నర్సింహ్మారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఉచిత వైద్య శిబిరాలు అభినందనీయం

వీర్లపల్లి సర్పంచ్ రాములమ్మ

నందిగామ: ఉచిత వైద్య శిబిరాలు నిర్వహించడం అభినందనీయమని వీర్లపల్లి సర్పంచ్ చిందం రాములమ్మ అన్నారు. వీర్లపల్లిలో ముచ్చింతల్‌లోని జీమ్స్ హోమియో ఆసుపత్రి, మెడికల్ కళాశాల ఆధ్వర్యంలో శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా రాములమ్మ మాట్లాడుతూ గ్రామీణా ప్రాంతాలకు చెందిన వారి ఆరోగ్యాన్ని కాపాడేందుకు జీమ్స్ ఆసుపత్రి ముందుకు రావడం సంతోషించదగ్గ విషయమన్నారు. డాక్టర్ సల్మాన్ రాజ్ వైద్య పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి మందులను పంపిణీ చేశారు. సుమారు 100 మందికి పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నర్సింహా, డాక్టర్లు కిషోర్, పూజిత, ఇందు, ప్రియాంక తదితరులు పాల్గొన్నారు.

రామ మందిర నిర్మాణం చరిత్రాత్మకం



అక్షింతలు పంపిణీ చేస్తున్న వేద పండితులు

శంకర్‌పల్లి: అయోధ్యలో రామ మందిరం నిర్మించడం చరిత్రాత్మకమని సామాజిక సమరసత మండల విభాగం కో కన్వీనర్ దామోదర్ రెడ్డి పేర్కొన్నారు. శనివారం శ్రీ రామ జన్మభూమి తీర్థక్షేత్రం ట్రస్ట్ ఆధ్వర్యంలో శంకర్‌పల్లి మున్సిపల్ పరిధిలోని శ్రీరామ మందిరంలో అయోధ్య శ్రీరాముల స్పర్శ అక్షింతలు గ్రామ గ్రామానికి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దైవ భక్తితోనే మానవుడు సుఖః సంతోషాలతో ఉండగలడని అన్నారు. ఈ కార్యక్రమంలో రంగనాథ్ ఖండ, నాగిరెడ్డి, ప్రకాష్‌గుప్తా, కవ్వగూడెం శ్రీనివాస్, ప్రతాప్‌రెడ్డి, మిర్యాల శ్రీనివాస్, విష్ణువర్ధన్‌రెడ్డి, ప్రభాకర్‌రెడ్డి, నర్సింహారెడ్డి, కాశీనాథ్, కృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా అయ్యప్ప మహాపడి పూజ



మహాపడి పూజలో పాల్గొన్న ఎమ్మెల్యే

షాద్‌నగర్: ఎలికట్ట భవానీ మాత దేవాలయ ఆవరణలో అయ్యప్ప స్వామి మహాపడి పూజను ఘనంగా నిర్వహించారు. గురుస్వామి గిరీషన్ నాయక్ ఆధ్వర్యంలో చేసిన పూజలో ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అయ్యప్ప స్వామి ఆశీస్సులు అందరిపై ఉండాలన్నారు. ఎంపీటీసీల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు కావలి శ్రీశైలం, బాల్‌రాజ్‌గౌడ్, రాజు, బుడ్డ నర్సింహ్మ తదితరులు పాల్గొన్నారు.

శ్రీ శివమారుతీ గీతా అయ్యప్ప మందిరంలో

పట్టణంలోని శ్రీ శివమారుతీ గీతా అయ్యప్ప మందిరంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు శ్రీవర్ధన్‌రెడ్డి దంపతులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అయ్యప్ప స్వాములకు అన్నదానం చేశారు. అందెబాబయ్య, వంశీకృష్ణ, మల్చలం మురళీ, తదితరులు పాల్గొన్నారు.



చేవెళ్ల: వేంకటేశ్వరస్వామిని దర్శించుకున్న ఎంపీ రంజిత్‌రెడ్డి, సీతారెడ్డి



షాబాద్: సీతారామచంద్రస్వామి దేవాలయంలో సర్పంచ్

వైభవంగా వైకుంఠ ఏకాదశి

నియోజకవర్గంలో వైకుంఠ ఏకాదశి వేడుకలు శనివారం వైభవంగా నిర్వహించారు. షాద్‌నగర్, షాబాద్, సీతారాంపూర్, సీతారామచంద్రస్వామి దేవాలయం, నాగరగూడ శ్రీకృష్ణ దేవాలయం, శ్రీ వేంకటేశ్వర స్వామి దేవాలయంలో ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ దంపతులు, మాజీ ఎమ్మెల్యే బక్కని నర్సింలు ఉత్తర ద్వార గుండా వెళ్లి స్వామి వారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్వామి వారి దర్శనానికి తెల్లవారుజాము నుంచే భక్తులు క్యూ కట్టారు.



చేవెళ్ల: వేంకటేశ్వరస్వామి ఆలయంలో గరుడవాహన సేవలో భక్తులు



చేవెళ్ల: శ్రీలక్ష్మీవేంకటేశ్వరస్వామి ఆలయంలో ఉత్తరద్వారం ద్వారా దర్శనానికి వెళ్తున్న భక్తులు



కొందుర్గు: స్వామివారి పల్లకీసేవలో భక్తులు



షాద్‌నగర్: ఎమ్మెల్యేను సన్మానిస్తున్న బక్కని నర్సింలు



షాద్‌నగర్: శ్రీ వేంకటేశ్వరస్వామి దేవాలయంలో ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్



మొయినాబాద్: చిలుకూరు బాలాజీ దేవాలయంలో కిక్కిరిసిన భక్తులు



మొయినాబాద్‌రూరల్: కనకమామిడి దేవాలయంలో భక్తుల సందడి



మొయినాబాద్‌రూరల్: వేంకటేశ్వర స్వామిని దర్శించుకుంటున్న భీమ్‌భరత్

తండాలను పంచాయతీలు చేయండి

యాచారం: గత కేసీఆర్ సర్కార్ ఫార్మాసిటీని తెచ్చి గిరిజన తండాలను తీసేయడానికి కుట్రలు చేసిందని, ప్రత్యేక గ్రామ పంచాయతీలు చేసే అవకాశం ఉన్నప్పటికీ చేయలేదని కుర్మిద్ద అనుబంధ గిరిజన తండాలు మంగలిగడ్డ, మర్లకుంట గిరిజనులు వాపోయారు. శనివారం కుర్మిద్ద గ్రామ సర్పంచ్ బందె రాజశేఖర్‌రెడ్డి ఆధ్వర్యంలో రాష్ట్ర పంచాయతీ రాజ్ శాఖ మంత్రి సీతక్కను కలిశారు. ఫార్మాసిటీ రద్దు కోసం మీరు కూడా మా తండాల్లో పాదయాత్ర చేశారని గుర్తు చేశారు. మంగలిగడ్డ, మర్లకుంట తండాల్లో 500లకు పైగానే ఓటర్లు ఉన్నారని తెలిపారు. తండాలను ప్రత్యేక గ్రామ పంచాయతీలుగా



మంత్రి సీతక్కకు వినతి పత్రం అందజేస్తున్న సర్పంచ్ రాజశేఖర్‌రెడ్డి, తండావాసులు

చేయాలని విజ్ఞప్తి చేశారు. మంత్రి కలిసిన వారిలో ఫార్మాసిటీ వ్యతిరేక పోరాట సమితి కన్వీనర్ శ్రీకాంత్ నాయక్, రైతులు రాంచంద్రారెడ్డి, రమేష్, గణేష్, పాపిరెడ్డి, సత్యనారాయణ తదితరులు ఉన్నారు.

శ్రీనివాస రామానుజన్ అందరికీ స్ఫూర్తి

క్రిష్ణవేణి పాఠశాల ప్రిన్సిపాల్ రఫత్‌సుల్తానా

షాద్‌నగర్‌రూరల్: శ్రీనివాస రామానుజన్‌ను ప్రతి విద్యార్థి స్ఫూర్తిగా తీసుకొని ముందుకు సాగాలని క్రిష్ణవేణి పాఠశాల ప్రిన్సిపాల్ రఫత్‌సుల్తానా అన్నారు. రామానుజన్ జయంతిని పురస్కరించుకొని శనివారం క్రిష్ణవేణి పాఠశాలలో జాతీయ గణిత దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ఆవరణలో రామానుజన్ చిత్ర పటానికి పూలమాలలువేసి నివాళ్లు అర్పించారు. విద్యార్థులకు గణిత, క్విజ్‌లో పోటీలు నిర్వహించి ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు ప్రదానం చేశారు.

అవగాహనతోనే మోసాలకు అడ్డుకట్ట

- నేడు జాతీయ వినియోగదారుల హక్కుల దినోత్సవం
- ఆన్‌లైన్ ఆర్డర్లపై జాగ్రత్త తప్పనిసరి
- వస్తువులను కొనేటప్పుడే సరి చూసుకోవాలి



సూపర్ మార్కెట్ (ఫైల్)

షాద్‌నగర్‌రూరల్: ధనార్జనే ధ్యేయంగా చేసే మోసాలకు ప్రజా చైతన్యంతోనే అడ్డుకట్ట వేయొచ్చు. వినియోగదారులు చైతన్యవంతులు కానంత వరకు వ్యాపారులు మోసగిస్తూనే ఉంటారు. న్యాయస్థానాలు విస్తరించినా, కొత్త చట్టాలు అమలులోకి వచ్చినా, ప్రజలు జరిగి మోసాన్ని ప్రశ్నించినప్పుడే న్యాయం జరుగుతుంది. ఇది ప్రజా చైతన్యంతోనే సాధ్యమని పలువురు వాపోతున్నారు.

వినియోగదారుల భద్రతే ముఖ్యం..

వినియోగదారుల భద్రతకు ప్రాధాన్యతను ఇస్తూ భారత ప్రభుత్వం వినియోగదారుల రక్షణ చట్టాన్ని తీసుకొచ్చింది. కొనుగోలు చేసిన వస్తునవులు, పొందిన సేవలకు సంబంధించిన హక్కులను పరిరక్షించేందుకు ఈ చట్టం ఎంతో ప్రయోజనాత్మకంగా ఉంటుంది. వినియోగదారులలో వారి హక్కులు, వారి బాధ్యతలపై అవగాహన కల్పిస్తూ వస్తువులు, సేవలు, నాణ్యత ప్రమాణాలపై రాజీ పడకుండా వివాదాలను పరిష్కరించమే చట్టం ముఖ్యఉద్దేశ్యం.

హక్కుల చట్టం ఎప్పుడు వచ్చింది..

వినియోగదారుల రక్షణకోసం 1962 మార్చి 15న అప్పటి అమెరికా అధ్యక్షుడు జాన్‌ఎఫ్ కెనడీ వినియోగదారుల కోసం ఎంపిక హక్కు, భద్రత హక్కు చట్టాన్ని తీసుకొచ్చారు. ఇక్కడ 1986లో భారత ప్రభుత్వం ఈ చట్టాన్ని తీసుకొచ్చింది. వస్తువుల్లో నాణ్యత ప్రమాణాలను పరిశీలిస్తూ వినియోగదారులలో కొంత మేరకు చైతన్యాన్ని తెచ్చింది. 37 సంవత్సరాల క్రితం తీసుకువచ్చిన ఈ చట్టం నేటి సవాళ్లకు దీటుగా లేదని పలు మార్పులు చేస్తూ భారత ప్రభుత్వం 2019 కొత్త చట్టాన్ని తీసుకొచ్చింది.

రూ.25వేల నుంచి లక్ష వరకు జరిమానా..

భారత ప్రభుత్వం వినియోగదారుల హక్కుల చట్టంలో పలు మార్పులు తీసుకొచ్చింది. ఈ క్రమంలో వినియోగదారుల ఫోరంను జిల్లా కమిషన్‌గా మార్చారు. రూ. 20లక్షల వరకు ఉన్న కేసును పరిశీలించే జిల్లా కమిషన్‌కు రూ. కోటి విలువ కలిగిన కేసును విచారించే అధికారాన్ని ఇచ్చారు. రూ. కోటి విలువ చేసే కేసును విచారించే రాష్ట్ర కమిషన్‌కు రూ.10కోట్ల విలువ చేసే కేసును విచారించే హక్కు కల్పించారు. రూ10కోట్ల విలువ దాటితే వినియోగదారుడు జాతీయ కమిషన్‌కు వెళ్లాల్సి ఉంటుంది. వినియోగదారుడు ఏ ప్రాంతలో ఉంటే ఆ జిల్లా పరిధిలోని కమిషన్‌లో కేసు వేసుకోవచ్చు. వినియోగదారులను మభ్యపెడుతూ మోసపూరిత ప్రకటనలు ఇచ్చే వారిని ఉత్పత్తి సంస్థలను ప్రచారంచేసే వ్యక్తులకు రూ.10లక్షల నుంచి రూ.50లక్షల వరకు జరిమానా, రెండు సంవత్సరాల జైలు శిక్ష విధించే అధికారం సెంట్రల్ అథారిటీకి ఉంటుంది. జిల్లా కమిషన్ తీర్పుపై అప్పీలుకు వెళ్లాలంటే వ్యతిరేక పార్టీ 50శాతం మొత్తాన్ని డిపాజిట్ చేయాల్సి ఉంటుంది. వినియోగదారుల కమిషన్ ఉత్తర్వులను అమలు చేయకుంటే రూ.25వేల నుంచి రూ.లక్ష వరకు జరిమానా విధించొచ్చు.


ఆన్‌లైన్ మోసాలపై అప్రమత్తంగా ఉండాలి..

ప్రస్తుతం ప్రపంచ వ్యాప్తంగా ఆన్‌లైన్ వ్యాపారం జోరుగా సాగుతుంది. మనకు ఏ వస్తువు కావాలన్నా ఇంట్లోనుంచి ఆన్‌లైన్‌లోనే ఆర్డర్లు చేసుకోవచ్చు. దీంతో డబ్బులు చెల్లించిన తరువాత వస్తువు మన వద్దకు వస్తుంది. కానీ వస్తువు మనం ఆర్డర్ ఇచ్చిందా కాదా ముందుగా చూసుకునే అవకాశం లేదు. దీంతో ఎంతో మంది వినియోగదారులు ఆన్‌లైన్ మోసాల బారిన పడుపడుతున్నారు. కాబట్టి ప్రతిఒక్కరూ ఆన్‌లైన్ మోసాలపై జాగ్రత్తగా ఉండాలని పలువురు కోరుతున్నారు.

గుర్తుంచుకోవాల్సిన విషయాలు..

- సరుకులు కొనుగోలు చేసే సమయంలో వాటి న్యాణ్యత, తూకం, ధర, తయారీ ముగింపు తేదీలను తప్పకుండా చూడాలి.
- కొనుగోలుచేసే ప్రతి వస్తువుకు తప్పని సరిగా బిల్లు తీసుకోవాలి.
- ఎలక్ట్రానిక్ వస్తువులను కొనుగోలుచేసే సమయంలో తప్పకుండా ఐఎస్‌ఐ ముద్రను పరిశీలించాలి.
- ఆహార దినుసులు కొనుగోలు చేసే సమయంలో ఫుడ్ స్టాండింగ్ సేఫ్టీ ఆఫ్ ఇండియా మార్క్‌ను గమనించాలి.
- వస్తువు కొనుగోలు సమయంలో మోస పోయినప్పుడు జిల్లా కమిషన్‌ను సంప్రదించి కేసు వేయడానికి తగిన ఆధారాలను భద్రపరుచుకోవాలి.
- కొరియర్‌లో వచ్చే వస్తువులపై సదరు వినియోగదారుడు పార్శిల్‌ను వీడియోతీస్తూ తెరవాలి.


వినియోగదారుల్లో చైతన్యం రావాలి



వినియోగదారులు వినియోగ దారుల హక్కులచట్టంపై పూర్తి అవగాహన కలిగి ఉండాలి. వినియోగదారుల రక్షణ చట్టం ఏవిధంగా పని చేస్తుందో తెలుసుకోవాలి. ఏ వస్తువు కొనుగోలు చేసినా తప్పనిసరిగా బిల్లు తీసుకోవాలి. మోసం జరిగిందనిపిస్తే వస్తువులు కొనుగోలు చేసిన ఆధారాలతో వెంటనే జిల్లా కమిషన్‌ను సంప్రదించాలి. ప్రజల్లో చైతన్యం వచ్చినప్పుడే మోసాలకు అడ్డుకట్ట వేయొచ్చు.

– దిడ్డి గోపాల్‌నారాయణ్, రాష్ట్ర వినియోగదారుల సంఘాల సమాఖ్య వైస్ చైర్మన్, షాద్‌నగర్

మార్పుతోనే మోసాలకు అడ్డుకట్ట



వినియోగదారులలో మార్పు వచ్చినప్పుడే మోసాలకు అడ్డుకట్ట వేయవచ్చు. అధికారులు ప్రజలు మోసపోకుండా వినియోగదారుల రక్షణ చట్టంపై అవగాహన కల్పించాలి. వస్తువు కొనుగోలు చేసే సమయంలో తప్పని సరిగా నాణ్యత, తూకం, ధర, తయారీ ముగింపు తేదీని పరిశీలించాలి. ప్రజలు మోసాలను ఎదిరిస్తూ అన్యాయాన్ని ప్రశ్నించినప్పుడే న్యాయం జరుగుతుంది.

– నక్క బాల్‌రాజ్, వినియోగదారుల ఫోరం రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు, షాద్‌నగర్

భక్తిభావంతో ముక్తి

చేవెళ్ల మాజీ ఎంపీ కొండా విశ్వేశ్వరరెడ్డి

మొయినాబాద్: భక్తిభావంతో ముక్తి కలుగుతుందని చేవెళ్ల మాజీ ఎంపీ కొండా విశ్వేశ్వరరెడ్డి, మాజీ ఎమ్మెల్యే కేఎస్.రత్నం అన్నారు. మండల పరిధిలోని మేడిపల్లిలో శివలింగ ప్రతిష్ఠాపన మహోత్సవ పూజల్లో శనివారం వారు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామాల్లో ఆధ్యాత్మికత పెరిగితే ప్రజలంతా ప్రశాంతంగా ఉంటారన్నారు. నూతన ఆలయాలు నిర్మించడం శుభ పరిణామమన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ప్రవీణ్‌కుమార్, శ్రీరాంనగర్ సర్పంచ్ సన్‌వెల్లి ప్రభాకర్‌రెడ్డి, పీఏసీఎస్ మాజీ చైర్మన్ యాదయ్య, డైరెక్టర్ యాదయ్య, మాజీ ఎంపీటీసీ వెంకటేశ్,



శివలింగం ప్రతిష్ఠాపనలో పాల్గొన్న మాజీ ఎంపీ కొండా విశ్వేశ్వరరెడ్డి, మాజీ ఎమ్మెల్యే రత్నం

మాజీ సర్పంచ్ యాదయ్య, వెంకటయ్య, శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

ఆధ్యాత్మిక చింతనతో మానసిక ప్రశాంతత

కాంగ్రెస్ చేవెళ్ల నియోజకవర్గం ఇన్‌చార్జి పామెన భీంభరత్

షాబాద్: ఆధ్యాత్మిక చింతనతోనే మానసిక ప్రశాంతత కలుగుతుందని కాంగ్రెస్ చేవెళ్ల నియోజకవర్గం ఇన్‌చార్జి పామెన భీంభరత్ పేర్కొన్నారు. శనివారం మల్లారెడ్డిగూడ హనుమాన్ దేవాలయంలో ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం అన్నదానం చేశారు. మండల కాంగ్రెస్ అధ్యక్షులు కావలి చంద్రశేఖర్, ముద్దెంగూడ ఎంపీటీసీ కుమ్మరి చెన్నయ్య, పెంటారెడ్డి, దండు రహుల్‌గుప్తా, రవీందర్‌నాయక్, సుభాష్‌రెడ్డి, మాదవరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

మల్లారెడ్డిగూడ, ఎర్రోనిగూడలో..

మల్లారెడ్డిగూడ, ఎర్రోనిగూడ గ్రామాల్లో హనుమాన్ జయంతి సందర్భంగా మల్లారెడ్డిగూడ సర్పంచ్ చందిప్ప జంగయ్య, ముద్దెంగూడ సర్పంచ్ కుర్వ జయమ్మ ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా



భీం భరత్‌ను సన్మానిస్తున్న ఎంపీటీసీ చెన్నయ్య

వారు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ భక్తిభావం కలిగి ఉండాలన్నారు. ముద్దెంగూడ ఉపసర్పంచ్ సామ ప్రతాప్‌రెడ్డి గోవర్ధన్‌రెడ్డి, గోపాల్, వెంకటయ్య, మాదవరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

బీఆర్‌ఎస్ వైఫల్యంతోనే విద్యా వ్యవస్థ నిర్వీర్యం

ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ● ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆకస్మిక తనిఖీ

షాద్‌నగర్: గత బీఆర్‌ఎస్ ప్రభుత్వ వైఫల్యంతోనే విద్యా వ్యవస్థ నిర్వీర్యమైందని ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. శనివారం పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలను ఆయన ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే విలేకరులతో మాట్లాడుతూ కళాశాలలో విద్యార్థులకు అందిస్తున్న సదుపాయాలను వారిని అడిగి తెలుసుకున్నారు. తరగతి గదులను, ల్యాబ్‌లను పరిశీలించారు. అనంతరం ఉపాధ్యాయుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వ జూనియర్ కళాశాల పూర్తిగా అధ్వాన్న స్థితికి చేరుకుందని ఆవేదన వ్యక్తం చేశారు. కళాశాలలో నెలకొన్న సమస్యలు, విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించడంలో గత పాలకులు పూర్తిగా విఫలం చెందారన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం విద్యా, వైద్యానికి పెద్ద



ల్యాబ్‌ను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

పీట వేస్తుందన్నారు. అధ్యాపకులు విద్యార్థుల అభ్యున్నతికి, కళాశాల అభివృద్ధికి తోడ్పడాలన్నారు. ఈ కార్యక్రమంలో బాబర్‌ఖాన్, చెంది తిరుపతిరెడ్డి, రఘు, అప్పి, పురుషోత్తంరెడ్డి, ఖదీర్, బాదేపల్లి సిద్ధార్థ, ఖాదర్‌గోరీ, తదితరులు పాల్గొన్నారు.

దేవునిఎర్రవల్లిలో ఈదమ్మ, పోచమ్మ బోనాలు



దేవునిఎర్రవల్లిలో బోనాల ఊరేగింపులో గ్రామస్తులు

చేవెళ్ల: దేవునిఎర్రవల్లిలో ఈదమ్మ, పోచమ్మ బోనాలు నిర్వహించారు. శనివారం గ్రామంలో నూతనంగా పునఃనిర్మాణం చేసిన ఈదమ్మ, పోచమ్మ ఆలయలకు బోనాలు సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. మహిళలు బోనాలు ఎత్తుకొని ఊరేగింపులో పాల్గొన్నారు. పోతురాజుల విన్యాసాలు ఆకట్టుకున్నాయి. ఆయా ఆలయాల్లో భక్తులు బోనం సమర్పించి మొక్కలు చెల్లించుకున్నారు. చేవెళ్ల మాజీ ఎంపీ కొండా విశ్వేశ్వర్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే కేఎస్ రత్నం, కాంగ్రెస్ నాయకుడు పి.వెంకటస్వామి పాల్గొన్నారు.

పెండింగ్ చలాన్లను పరిష్కరించుకోవాలి

రిటైర్డు జడ్జి సాంబశివరావు ● లోక్ అదాలత్‌లో రెండో రోజు 220 కేసులు

చేవెళ్ల: పెండింగ్ చలాన్లను వాహనదారులు లోక్ అదాలత్‌లో పరిష్కరించుకోవాలని రిటైర్డు జడ్జి సాంబశివరావు పేర్కొన్నారు. చేవెళ్ల మండలకేంద్రంలోని కోర్టు ఆవరణలో శనివారం రెండో రోజు లోక్ అదాలత్ కొనసాగింది. రెండో రోజు 220 మద్యం తాగి వాహనాలు నడిపిన కేసులను పరిష్కరించారన్నారు. చేవెళ్ల, షాబాద్, శంకర్‌పల్లి పోలీస్ స్టేషన్‌ల పరిధిలో వాహనదారులపై నమోదైన కేసులకు సంబంధించి పెండింగ్‌లో ఉన్న వాటిని వెంటనే పరిష్కరించుకోవాలని సూచించారు. దీని కోసమే లోక అదాలత్ ఈ నెల 30వ తేదీ వరకు కొనసాగుతుందన్నారు. దీన్ని వాహనదారులు సద్వినియోగం చేసుకోవాలని చెప్పారు. ఈ లోక్ అదాలత్‌లో ట్రాఫిక్ సీఐ సైదులు, ఎస్ఐ విఠల్‌రెడ్డి, సిబ్బంది కవిత, కోర్టు సిబ్బంది పాల్గొన్నారు.



లోక్ అదాలత్‌లో కేసులు పరిష్కరిస్తున్న రిటైర్డు జడ్జి సాంబశివరావు, సీఐ సైదులు, ఎస్ఐ విఠల్‌రెడ్డి

ఘనంగా మినీ క్రిస్మస్ వేడుకలు



షాబాద్: క్రిస్మస్ కానుకలు పంపిణీ చేస్తున్న ప్రశాంతి మహేందర్‌రెడి, డిప్యూటీ తహసీల్దార్ మధు

చేవెళ్ల: మండలంలోని శ్రీసత్యసాయిగ్రామర్ హైస్కూల్, సిల్వర్‌డేల్ హైస్కూల్‌లో ముందుగానే క్రిస్మస్ వేడుకలు జరుపుకున్నారు. విద్యార్థులు సాంటక్లాస్ వేషధారణలో చూపరులను ఆకట్టుకున్నారు. ఆయా పాఠశాలల ప్రిన్సిపాల్ అలేఖ్య, మోనాచారి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

షాబాద్‌లో..

షాబాద్: అన్ని మతాల సారాంశం ఒక్కటేనని షాబాద్ ఎంపీపీ కోట్ల ప్రశాంతి మహేందర్‌రెడ్డి పేర్కొన్నారు. మద్దూర్ రాక్ చర్చిలో వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీపీ క్రిస్మస్ కానుకలను పంపిణీ చేశారు. అనంతరం ఆమె మాట్లాడుతూ ప్రపంచ శాంతి కోసం జీసస్ తన ప్రాణాలను అర్పించారని గుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్ మధు, పాస్టర్లు జయకర్, లింగం, ఆంజనేయులు, తదితరులు పాల్గొన్నారు.



చేవెళ్ల: శ్రీసత్యసాయి పాఠశాలలో నృత్యం చేస్తున్న విద్యార్థులు